PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 159 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 05 జూన్ 2026

## మనది పేదల ప్రభుత్వం




## 40 ఏళ్లుగా శ్రీశైలం నిర్వాసితుల గోడు వినిపించడం లేదా..?




# పాలమూరు ప్రాజెక్టులపై సిఎం రేవంత్ సమీక్ష

- పలు ప్రాజెక్టులను ఏరియల్ సర్వే చేసిన సిఎం
- ప్రాజెక్టుల స్థితిగుతలపై అధికారులతో ఆరా





**మహబూబ్‌నగర్,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమశిలలో ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మిగతా2లో...

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

- వర్షాభావంపై సన్నద్ధం చేయండి
- వ్యవసాయాధికారులకు మంత్రి తుమ్మల సూచన






## మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

నేటి నుంచే అమల్లోకి పెంచిన రేట్లు

రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం

సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు కత్తెర

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):**మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేట

మిగతా2లో...



## అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

కెఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు

ఆస్తి, ప్రాణనష్టంపై అందని వివరాలు

రంగంలోకి దిగిన ఫైర్ ఇంజన్లు, పోలీసులు

అమీర్‌పేట-ఎస్సార్ నగర్ మధ్య ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

**హైదరాబాద్,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ అమీర్‌పేటలో గురువారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. శ్రీనివాసనగర్ వెస్ట్‌లో, మెట్రో పిల్లర్ నంబర్ - 1043 సమీపంలో ఉన్న కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం కారణంగా మంటలు భారీగా ఎగసిపడ్డాయి. దీంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మిగతా2లో...

## కేరళను తాకినా నైరుతి రుతుపవనం

- మరో వారం రోజుల్లో తెలంగాణకు రాక



**తిరువనంతపురం,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంతకాలం మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఉపశమనం కలిగించేలా చల్లని కబురు వచ్చేసింది. కేరళకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. దాంతో కేరళ తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు మిగతా2లో...

## ఇండియా కూటమికి బీటలు

- 8వ తేదీ ఇండీ కూటమిని బహిష్కరించిన డిఎంకె
- హాజరు కాబోవడం లేదని ప్రకటన విడుదల



**న్యూఢిల్లీ,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):**అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళ నాడులో చోటు చేసుకున్న రాజకీయ పరిణా మాల నేపథ్యంలో ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇందులో భాగస్వామి అయిన డీఎంకే కీలక నిర్ణయం తీసుకుంది. మిగతా2లో...

## ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలి

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి డిమాండ్




## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

- ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం
- అఖిలపక్ష భేటీలో కమిటీ ఛైర్మన్ కేశవరావు




**హైదరాబాద్,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమకారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని మిగతా2లో...




## సూడాన్ ప్రయాణికుడికి ఎబోలా లక్షణాలు


- గాంధీ ఆస్పత్రికి తరలింపు

హైదరాబాద్,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్): శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. గురువారం సూడాన్ నుంచి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మహ్మద్ అనే ప్రయాణికుడికి.. ఎయిర్‌పోర్టులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన

మిగతా2లో...

## ఢిల్లీ అగ్నిప్రమాద ఘటనలో మరో విషాదం

- ఒకే కుటుంబానికి చెందిన 8మంది దుర్మరణం



# ఇండియా కూటమికి బీటలు

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 8వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఇండియా కూటమి సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ పాల్గొనే ఈ భేటీకి వెళ్లే ప్రసక్తే లేదంటూ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తమకు తీవ్ర ద్రోహం చేసిందంటూ డీఎంకే సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ పార్టీ వైఖరితో డీఎంకే శ్రేణులు తీవ్ర మనస్తాపం చెందాయని వివరించింది. అందులో భాగంగా కేడర్ భావాలను గౌరవిస్తూనే ఇండియా కూటమి భేటీకి దూరంగా ఉండాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో వివరించింది.

జూన్ 8వ తేదీన ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ వేదికగా ఇండియా కూటమి అత్యవసర సమావేశం జరగనుంది. ఈ కూటమి సమావేశానికి హాజరు కావాలని ఆ పార్టీ భాగస్వామ్య కూటమిల నుంచి డీఎంకేకు ఆహ్వానం అందింది. అయినప్పటికీ.. హాజరు కాకూడదని డీఎంకే అధిష్ఠానం నిర్ణయించింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించిన తీరుపై డీఎంకే శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వచ్చింది. తమ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని క్షమించేది లేదంటూ డీఎంకే ఒక ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుంచి డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా డీఎంకే గుర్తు చేసింది. నీట్, ఒకే దేశం–ఒకే సారి ఎన్నికలు, వక్ఫ్ చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో తమ పోరాటం కొనసాగుతుందని డీఎంకే వెల్లడించింది. కూటమితో భేటీకి దూరంగా ఉన్నప్పటికీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఇతర పార్టీల పోరాటాలకు మద్దతు ఇస్తామని డీఎంకే ప్రకటించింది. దీంతో డీఎంకే – కాంగ్రెస్ బంధంలో వివాదం ముదిరినట్లు అయింది. అంతేకాకుండా జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమికి డీఎంకే భారీ షాక్ ఇచ్చినట్లు అయింది.

# ఢిల్లీ అగ్నిప్రమాద ఘటనలో మరో విషాదం

**న్యూఢిల్లీ,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లో గల ఫ్లోరిష్ స్టే రెస్టారెంట్‌లో బుధవారం ఉదయం జరిగిన ఘోర అగ్ని ప్రమాదం ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది మృతిచెందడం తీవ్ర విషాదాన్ని నింపింది.గురుగ్రామ్‌లోని సెక్టార్ 46కు చెందిన వివేక్ అగర్వాల్ అనే చార్టర్డ్ అకౌంటెంట్.. మ్యాక్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన తండ్రిని పరామర్శించేందుకు ఢిల్లీ వెళ్లారు. ఆయనతో పాటు తల్లి ప్రేమ్ లత, భార్య తర్జనీ అగర్వాల్, ఇద్దరు కుమార్తెలు జివిషా, వారియా, మరో ముగ్గురు బంధువులూ ఉన్నారు. వీరంతా బస చేసేందుకు.. ప్రమాదానికి గురైన ఫ్లోరిష్ స్టే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్‌లో 2 గదులను బుక్ చేసుకున్నారు. వీరు అల్పాహారం తీసుకుంటుండగా ఒక్కసారిగా ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ కుటుంబంలో ప్రాణాలతో మిగిలిన ఏకైక వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వివేక్ అగర్వాల్ తండ్రి రాధేశ్యామ్ అగర్వాల్(80) మాత్రమే. ఒకే కుటుంబంలోని 8 మంది మరణించడంతో గురుగ్రామ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా.. డీఎన్‌ఏ టెస్టుల అనంతరం బంధువులకు మృతదేహాలను అప్పగిస్తామని అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 8:30 గంటలకు ఆ రెస్టారెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇరుకైన భవనం కావడంతో వేగంగా మంటలు వ్యాపించాయి. ఎంట్రీ, ఎగ్జిట్ ఒకేచోట ఉండటంతో అందులో ఉన్నవారు తప్పించుకునేందుకు వీలులేకుండా పోయింది. ప్రమాద సమయంలో అందులో సుమారు 40 మంది ఉన్నట్టు సమాచారం. వారిలో 21 మంది చనిపోగా.. కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు కిటికీలు, భవనం పైనుంచి దూకి తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో విదేశీయులే ఎక్కువ మంది ఉన్నట్టు తెలుస్తోంది. వీరంతా సెంట్రల్ ఆసియా, ఆఫ్రికా నుంచి చికిత్స కోసం అక్కడికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాగా.. ఢిల్లీ ప్రభుత్వం బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద ఆ హోటల్‌కు లైసెన్స్ మంజూరు చేసింది. దీని ప్రకారం.. ఆ ప్రాపర్టీలో 6 గదులకే అనుమతి ఉండగా.. బేస్‌మెంట్‌లోని కొన్ని గదులతోపాటు మొత్తం 25 గదులతో ఆ రెస్టారెంట్‌ను నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది.

# పాలమూరు ప్రాజెక్టులపై సిఎం రేవంత్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తృతంగా ఏరియల్ సర్వే నిర్వహించారు. ముఖ్యమంత్రి , మంత్రుల బృందం పాలమూరు జిల్లాలోని పలు ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను ఆకాశ మార్గం ద్వారా క్షుణ్ణంగా పరిశీలించింది. ముఖ్యంగా కోయిల్ సాగర్ ప్రాజెక్టు, కృష్ణా–భీమా నదులపై ప్రతిపాదించిన నూతన బ్యారేజీల స్థలాలు, , జూరాల ప్రాజెక్టు డ్యామ్‌ను సీఎం రేవంత్ రెడ్డి వీక్షించారు. ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులు, నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గ పరిధిలోని కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ పథకంలో అత్యంత కీలకమైన కాట్రేవుపల్లి పంప్ హౌస్ వద్ద జరుగుతున్న పనుల నిర్మాణ శైలిని, పురోగతిని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వీక్షించారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించడంలో ఈ ప్రాజెక్టు ఎంతో కీలకం కానుండటంతో దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడారు. పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులన్నింటినీ యుద్ధప్రతిపాదికన వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రుల బృందం కూడా ప్రాజెక్టుల వారీగా ఉన్న అడ్డంకులను తొలగించి, పనులను త్వరగా ముగించాలని అధికారులకు సూచించింది.

# మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రార్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూ సేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసే అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.ఏసీబీ ట్రాప్ అయిన అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళ్లు రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసుకొని పని చేస్తానని పేర్కొన్నారు.÷–రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైనా తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రొక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమకారులందరితోనూ మాట్లాడతామన్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ.. అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలిచామని పేర్కొన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామని వివరించారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. ఈ ప్రక్రియ అమరవీరుల దీపంలో ప్రారంభమవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని, వారిని గుర్తించాలని, అలాగే అందరి నుంచి సూచనలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విజ్ఞప్తులు స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.ఉద్యమ సమయంలో తన జీవితంలో యవ్వనం పోయిందని.. మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యమకారులు కోరుతున్నారని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. అందుకోసం ఉద్యమకారుల జేఏసీలు ఉన్నాయని.. వారిందరినీ కలుస్తామన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీల జేఏసీలు ఉన్నాయని.. వారితో కూడా సమావేశమవుతామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి జేఏసీ, యూనివర్సిటీ జేఏసీలను సంప్రదిస్తామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వెల్లడించారు. అందరి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. స్టేక్ హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడతామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని ఉద్యమకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.




# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్

**ఆదిలాబాద్,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది . ఎయిర్ పోర్టుకు 1580 ఎకరాలు ఇవ్వడానికి సిద్దమైన రాష్ట్ర సర్కార్ ప్రతిపాదన లేఖను రక్షణ శాఖ జాయింట్ సెక్రెటరీ మహంతికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అందించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లేఖ పట్ల సానుకూలత తెలిపింది కేంద్రం. రక్షణ శాఖ చెందిన 400 ఎకరాలు, ప్రభుత్వం ఇచ్చే1580 ఎకరాలు కలిపి1980 ఎకరాల్లో ఎయిర్ ఫోర్స్ స్టేషన్, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సానుకూలంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది. కేంద్రం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై సానుకూలంగా ఉన్న ప్రధాని మోడీ, సీఎం రేవంత్ కు ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు వేగంగా వ్యాపించకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దట్టమైన పొగ కారణంగా పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. భవనంలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు కూడా కొనసాగాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగిందనే విషయంపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా అమీర్‌పేట నుంచి ఎస్సార్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పరిసర ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఇతర మార్గాల వైపు మళ్లిస్తూ పరిస్థితిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు, వాహనదారులు అమీర్‌పేట– ఎస్సార్‌నగర్ మార్గాన్ని తాత్కాలికంగా నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర సేవల సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

# కేరళను తాకినా నైరుతి రుతుపవనం

(మొదటి పేజీ తరువాయి)

కురుస్తున్నాయి. ఇక అక్కడ ఇనుంచి తమిళనాడు, కర్నాటక,ఆంధ్రాలకు విస్తరిస్తాయి. మరో వారంలోపే ఈ రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి నైరుతి రుతుపవనాలు కొంత ఆలస్యంగా వచ్చాయి. వాస్తవానికి మే 26వ తేదీననే నైరుతి రుతపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముందుగా అంచనా వేసింది. కానీ, ఎల్‌నినో ప్రభావంతో ఆ అంచనాలు తలకిందులయ్యాయి. కాగా రుతుపవనాల ప్రభావంతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలప్పుళ, కొట్టాయం, ఎర్నాకుళం జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో అటు తమిళనాడులోని 15 జిల్లాల్లోనూ రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిక జారీచేసింది. ఇదిలావుంటే.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది నైరుతి రుతుపవన కాలంలో (జూన్–సెప్టెంబర్) సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. దీర్ఘకాల సగటుతో పోలిస్తే 90శాతం వర్షమే ఈ సీజన్‌లో కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నది. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఎల్‌నినో పరిస్థితులు ఆవిర్భవిస్తున్నాయని, జూన్‌లో ఇవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్‌లో మాత్రం బలంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది.

# సూడాన్ ప్రయాణికుడికి ఎబోలా లక్షణాలు

(మొదటి పేజీ తరువాయి)

స్క్రీనింగ్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించారు. ఎబోలో వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించిన వైద్య సిబ్బంది వెంటనే అప్రమత్తయ్యారు. గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. శాంపిల్స్ సేకరించి సీసీఎంబీకి పంపించినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలి

**జగిత్యాల,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రజానికంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లేదని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆరోపించారు. వానకాలం పంట సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతున్నా గాని ప్రభుత్వానికి ముందస్తు కార్యచరణ ప్రణాళికను ఇంకా తయారు చేసుకోలేదని వెల్లడించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట రుణాలకు సంబంధించి కార్యచరణను ఇంకా రూపొందించ లేదని ఆరోపించారు. కనీసం ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా మూడు సంవత్సరాల కాలంలో ఆరు పంటలు పండాయని, ఇందులో ఎన్ని పంటలకు రైతు భరోసా కల్పించారో ఆయన ఆత్మకే తెలుసని విమర్శించారు. ధాన్యం సేకరణపై కాంగ్రెస్ , బీజేపీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతు గురించి ఆలోచించడం లేదని విమర్శించారు. పప్పు దినుసులు, నూనె గింజలు పండించాలని సలహా ఇస్తున్న ప్రభుత్వం వాటికి ఏ విధమైన ప్రోత్సాహం కల్పిస్తుందో చెప్పడం లేదని పేర్కొన్నారు. కోతుల బెడద నుంచి పంటలను కాపాడేందుకు కోతుల పునరుత్పత్తి నిలుపుదల కేంద్రాన్ని జిల్లాకు ఒకటి ఏర్పాటు చేయాలని, తక్షణమే రైతుకు సోలార్ ఫెన్సింగ్ 50 శాతం రాయితీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో యూరియా అందుబాటులో లేదని, యూరియా యాప్‌ను తొలగించి నేరుగా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

**హైదరాబాద్,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులను ముందుగానే సన్నద్ధం చేయాలని ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామసభల్లో రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్కువ నీటితో పంటల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు స్పష్టం చేశారు. పంట వ్యర్థాలను కాల్చడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకోసం అన్ని జిల్లాల్లో శాటిలైట్ ఆధారిత పంట వ్యర్థాల కాల్చివేతలపై పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. కొహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు చెప్పారు. రూ. 2,284.32 కోట్లతో కొహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. జూన్ 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇక వ్యవసాయశాఖకు చెందిన ఖాళీ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఈ ఆస్తుల రక్షణ కోసం ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఖాళీ స్థలాల్లో ఎ÷–లాంటేషన్ లేదా లీజు ద్వారా ఆదాయం సమీకరణ చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఫెర్టిలైజర్ యాప్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రశంసలు కురిపించిందని చెప్పారు. తెలంగాణ ఎరువుల పర్యవేక్షణ విధానం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్ అమలుకు తెలంగాణను పైలట్ రాష్ట్రంగా ఎంపిక చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. యాప్ సమర్థ అమలుకు రాష్ట్రానికి ప్రోత్సాహకాలు అందిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు.

# అడవుల పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం

### కల్లూరులో అటవీ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు





**కల్లూరు, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కల్లూరులో అటవీ శాఖ తల్లాడ రేంజ్ ఆధ్వర్యంలో గురువారం పీఎం శ్రీ గవర్నమెంట్ హై స్కూల్‌లో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 25 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అడవుల ప్రాధాన్యత, అటవీ సంపద పరిరక్షణ, అడవుల విస్తరణ, అటవీ నిర్మూలన వల్ల కలిగే నష్టాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను వ్యాసాలు, చిత్రాల రూపంలో వ్యక్తపరిచారు. తల్లాడ రేంజ్ అధికారులు స్వయంగా పోటీల నిర్వహణలో పాల్గొని విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. కార్యక్రమానికి కల్లూరు మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత హాజరుకాగా, పరీక్షల నిర్వహణ సమన్వయకర్తగా పసుపులేటి వీర రాఘవయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్, అటవీ అభివృద్ధి అధికారి ఏ. వెంకటేశ్వర్లు, అటవీ రేంజ్ అధికారి ఉమ, డిప్యూటీ రేంజ్ అధికారులు రవికుమార్, సురేష్‌కుమార్‌తో పాటు తల్లాడ రేంజ్ బీట్ అధికారులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నెలలో కల్లూరు అటవీ శాఖ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# మనది పేదల ప్రభుత్వం

### అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చర్యలు
### అభివృద్ధి పనులు వేగవంతం రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు ముమ్మరం: మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్






**కల్లూరు, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మనది పేదల ప్రభుత్వమని అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు హనుమ తండా గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులపై అవగాహన కల్పిస్తూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్న ఆయన, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు. అలాగే కొత్త పింఛన్ల మంజూరులో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ వార్డు సభలో ప్రజల సమస్యలను తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు సభలో పాల్గొని ప్రజలకు తమ శాఖల సేవలు, సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వ్యవసాయ అధికారి రూప, హౌసింగ్ ఏఈ మమత, ఎలక్ట్రికల్ ఎస్-ఎల్ఐ రవి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, విద్యాశాఖ అధికారి ఆశలత, ఆరోగ్య శాఖ అధికారులు, మెప్మా టీమ్ సభ్యులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, వార్డు ఆఫీసర్ సరోజిని, కాంగ్రెస్ నాయకులు ధరావత్ బాలు, గుగులోతు గోబ్రియా, కునుసోత్ రవి, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు ధరావత్ రవికుమార్, గ్రామ ప్రజలు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## 40 ఏళ్లుగా శ్రీశైలం నిర్వాసితుల గోడు
# వినిపించడం లేదా..?

### 98 జీవోను వెంటనే అమలు చేయాలి:బీస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య



**హైదరాబాద్ జూన్04 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు, ఇళ్లు, జీవనాధారాలను త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జీవో 98 తీసుకొచ్చారు. జీవోను వెంటనే అమలు చేయాలని బీస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా నిర్వాసితులు న్యాయం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 98 జీవో అమలులో జరుగుతున్న జాప్యం వల్ల వేలాది నిర్వాసిత కుటుంబాలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నాయని పేర్కొన్నారు. నిర్వాసితులకు 98 జీవో కింద లభించాల్సిన హక్కులు దానం కాదని, అవి వారి రాజ్యాంగబద్ధమైన హక్కులని స్పష్టం చేశారు. గత సంవత్సరం జటపోల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమిపూజ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు సభలో శ్రీశైలం నిర్వాసితుల డిమాండ్లు న్యాయమైనవేనని, వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు తప్ప అమలు చేయలేదని గుర్తు చేశారు. అదే సభలో మంత్రి దామోదర రాజనర్సింహ, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి ప్రత్యేక చొరవ తీసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించిన విషయాన్ని ప్రస్తావించారు. అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు 6సార్లు కొల్లాపూర్ ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా ఉన్నప్పటికిని నిర్వాసితుల సమస్యలపై సానుకూలంగా మాట్లాడినప్పటికీ, హామీలు ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, ముఖ్యమంత్రులు మారుతున్నారు, కానీ రాష్ట్రానికి వెలుగులు నింపిన శ్రీశైలం నిర్వాసితుల జీవితాలో మాత్రం చీకట్లో మిగిలాయి... వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "రాష్ట్ర అభివృద్ధి కోసం అన్నీ కోల్పోయిన నిర్వాసితులకు 40 ఏళ్లుగా న్యాయం జరగకపోవడం బాధాకరం. ఈ గోడు పాలకులకు వినిపించడం లేదా..? నిర్వాసిత కోల్పోయిన ఇళ్లు.. బంగారంలాంటి భూములు, హక్కులు మాకు కావాలి. 98 జీవో అమలు చేసి ఉద్యోగాలు, భూ హక్కులు కల్పించకపోతే గత పాలకులకు పట్టిన గతే ప్రస్తుత పాలకులకు కూడా వచ్చే ఎన్నికల్లో తప్పదు" అని బీస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య హెచ్చరించారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీశైలం నిర్వాసితుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఉద్యోగ భద్రత, నష్టపరిహారం, అవకాశాలు, పునరావాసం, భూ హక్కులు కల్పించేలా చర్యలుతీసుకోవాలని కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం నిర్వాసితుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని, వారి హక్కులను కాలరాస్తే ప్రజలు వచ్చే ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠంచెబుతారని హెచ్చరించారు. 40 ఏళ్లుగా న్యాయం కోసంఎదురుచూస్తున్న శ్రీశైలం98Go, నిర్వాసితుల వారి కన్నీళ్లకు ముఖ్యమంత్రి, మంత్రి జూపల్లి కృష్ణారావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఇన్చార్జ్ విష్ణు, ప్రధాన కార్యదర్శి అంజి, కోశాధికారి ప్రశాంత్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన రైల్వే ఉద్యోగి కుటుంబానికి ఎస్‌బీఐ నుంచి రూ.1 కోటి బీమా చెక్కు అందజేత




**జమ్మికుంట,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మొగుళ్ళపల్లి గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి మర్రి శ్రీనివాస్ విధి నిర్వహణలో ఉండగా విద్యుత్ ఘాతానికి (కరెంట్ షాక్) గురై దురదృష్టవశాత్తు మరణించారు. ఆయనకు ఎస్‌బీఐ జమ్మికుంట శాఖలో రైల్వే శాలరీ ప్యాకేజ్ ఖాతా ఉండటంతో, ఆ ఖాతాకు అనుబంధంగా ఉన్న బీమా సదుపాయం ద్వారా ఆయన కుటుంబానికి రూ.1 కోటి ఆర్థిక సహాయం అందింది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ కరీంనగర్ జిల్లా రీజినల్ మేనేజర్ శ్రీమతి పద్మజారాణి మర్రి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ.1 కోటి విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైల్వే శాలరీ ప్యాకేజ్ ఖాతాదారులకు అందుబాటులో ఉన్న బీమా ప్రయోజనాలు అత్యవసర పరిస్థితుల్లో కుటుంబాలకు అండగా నిలుస్తాయని తెలిపారు. మరణించిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, కుటుంబ పెద్దను కోల్పోయిన బాధను ఏ ఆర్థిక సహాయం కూడా భర్తీ చేయలేనప్పటికీ, ఎస్‌బీఐ అందించిన ఈ రూ.1 కోటి సహాయం తమ కుటుంబ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని, బ్యాంకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ కొసరి ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ సంజీవ్ కుమార్ , ఇతర బ్యాంకు సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి ఎస్‌బీఐ అందించిన ఈ ఆర్థిక సహాయం సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## బాధితులకు 'ముఖ్యమంత్రి సహాయనిధి' అండ

- 51 మంది లబ్ధిదారులకు ₹16.16 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- ఖమ్మం రూరల్, ఏదులాపురం వాసులకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో అందజేత





**ఖమ్మం ప్రతినిధి, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 51 మంది లబ్ధిదారులకు రూ. 16,16,500 విలువైన చెక్కులను దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. లబ్ధిదారుల్లో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన వారు 30 మంది, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన వారు 21 మంది ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే కాకుండా, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందిస్తూ భరోసా కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ లింగాల రాజయ్యకు ఘన నివాళులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మున్నూరుకాపు సంఘం నాయకులు






**మహబూబాబాద్, ప్రతినిధి జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పాత పోచారం గ్రామానికి చెందిన స్వర్గీయ లింగాల రాజయ్య దశదిన కర్మకాండ కార్యక్రమం గురువారం ఆయన స్వగృహంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని రాజయ్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కార్యక్రమానికి రాజయ్య బావమరిది, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, వనం శ్రీనివాసరావు, ఆకుల బిక్షమయ్య, ఆకుల ప్రశాంత్ కుమార్, లింగాల జన్నయ్య, ఆకుల సురేష్ తదితరులు హాజరయ్యారు. రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, లింగాల రాజయ్య సాదాసీదా జీవనశైలితో, అందరితో స్నేహపూర్వకంగా మెలుగుతూ సమాజంలో మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి అని కొనియాడారు. ఆయన మరణం కుటుంబానికే కాకుండా గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం దివంగత రాజయ్య సతీమణి నారాయణమ్మ, కుమారులు సురేష్, పుల్లారావు, కుమార్తె ఈశ్వరమ్మలను పరామర్శించి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# లంకపల్లి భూముల రక్షణ సర్వేకు రైతుల అడ్డుకట్టు

**• పెనుబల్లి హక్కుల పరిరక్షణ**





**పెనుబల్లి, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్)** :మండలం లంకపల్లి గ్రామంలో అసైన్ భూముల సర్వే ఉద్రిక్తతకు దారితీసింది. సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో సింగరేణి ప్రాజెక్టు కారణంగా భూములు, ఇండ్లు కోల్పోయిన బాధితులకు పునరావాస గృహాల నిర్మాణం కోసం లంకపల్లి పరిధిలోని భూమిని గుర్తిస్తూ రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టారు.అయితే, తమ గ్రామానికి చెందిన భూములను ఇతర మండలాల వారికి కేటాయించడం సరైంది కాదంటూ గ్రామ రైతులు, స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ సర్వేయర్‌ను అడ్డుకుని తమ ఆందోళనను తెలియజేశారు."పెనుబల్లి మండల ప్రజల అవసరాలు, భూమిలేని పేదల హక్కులు ముందుగా పరిగణనలోకి తీసుకోవాలి. పక్క మండలాల వారికి ఇక్కడ భూములు కేటాయించడంపై పూర్తి వివరాలు వెల్లడించాలి" అని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ ఘటనతో గ్రామంలో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొనగా, అధికారులు రైతులతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రయత్నిస్తున్నారు. స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండూరి







**కల్లూరు, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఏఐసీసీ ఎస్సీ విభాగ చైర్మన్ రాజేంద్రపాల్ గౌతం, టిపిసిసి ఎస్సి చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాణ, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందచేశారు. సత్తుపల్లి నియోజక వర్గ కల్లూరు మున్సిపాలిటీ శాంతినగర్ వాసికి దక్కిన గౌరవాన్ని అభినందిస్తూ స్థానిక సత్తుపల్లి రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి నియోజక వర్గ ఎంఎల్ఏ దంపతులు మట్టా రాగమయి దయానంద్ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడంతో కిరణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కల్లూరు ఎఎంసి దంపతులు భాగం నీరజా ప్రభాకర్, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్, ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండూరు కిరణ్ కుమార్ మాట్లాడుతూ 2019లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షం లో ఉన్నపుడు కల్లూరు మండలంలో ఎంపీటీసీ గా గెలిచి కాంగ్రెస్ పార్టీ నుండి ప్రజలకు సేవలందించి యున్నానని తెలిపారు. 2010 లో ఐఎన్టియుసి మండల ప్రెసిడెంట్, ఎంపీటీసీ ల సంఘం కార్యదర్శి గా, 2022 లో ఎస్సీ విభాగం నుండి స్టేట్ కన్వీనర్ గా పార్టీ కి సేవలందించడమే కాకుండా కాంగ్రెస్ ప్రతిపక్షం లో ఉన్నపుడు చేసిన అన్ని నిరసన, ధర్నా కార్యక్రమాలలో ఆక్టివ్ గా పాల్గొంటూ పార్టీ చేపట్టిన డిజిటల్ సభ్యత్వాలు చేయించి అనేక మందిని కాంగ్రెస్ పార్టీలో చేర్పించడమే లక్ష్యంగా పనిచేశానని అన్నారు. పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థులను గెలిపించడం కోసం తనవంతు కృషి చేశానని తెలిపారు. పార్టీ నన్ను గుర్తించి ఈ పదవిని ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కు ధన్యవాదములు తెలియచేశారు. కల్లూరు పట్టణ పరిధి లో గల శాంతినగర్ నివాసి కొండూరు కిరణ్ కు అందిన గౌరవాన్ని బట్టి కల్లూరు పట్టణ వాసులు, కల్లూరు19వ వార్డ్ కౌన్సిలర్ ఖమ్మంపాటి రాధ వీరస్వామి వర్షం వ్యక్తం చేశారు. ఉన్నతమైన పదవి చేపట్టిన కిరణ్ కుమార్ ను ప్రముఖులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాంతి నగర్ కాంగ్రెస్ నాయకులు కనకపూడి జయరాజు, కె వి, గుర్రాల సత్యానందం, తేళ్ళురి భాస్కర్ రావు, కొత్తపల్లి వీరేంద్ర, నడ్డి వెంకటేశ్వర రావు, కాకటి గోపాలరావు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపరచాలి

**• ఉన్నతాధికారుల సమీక్షలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి**





**ఖమ్మం ప్రతినిధి, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్)** : ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సేవలను అత్యున్నత ప్రమాణాలతో అందించాలని, మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా సిగ్నల్ సమస్యలు లేకుండా నిరంతరాయంగా సేవలు అందేలా చూడాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో టెలికాం విభాగం, ఏపీఎల్ఎస్ఏ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి. భాస్కరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ జి. గణేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.లక్ష్మణ కుమార్, బిఎస్ఎన్ఎల్ హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సి. రమణలతో ఆయన సమీక్ష నిర్వహించారు.

**25 కొత్త టవర్ల ఏర్పాటు ఆవశ్యకత వివరించిన ఎంపీ**

ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల కేంద్ర టెలికాం కార్యదర్శిని కలిసి ఉభయ జిల్లాల్లో ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్యను అధిగమించడానికి 25 నూతన టవర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు గుర్తు చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలు, సరిహద్దు గ్రామాల్లో ఫోన్, ఇంటర్నెట్ సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను గుర్తించి, సత్వరం చర్యలు తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు టవర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రస్తుత స్థితిగతులు, సాంకేతిక అంశాలను ఎంపీకి వివరించారు.

# కొర్లగూడెంలో కన్వర్జెన్స్ గ్రామ సభ

**వర్షాకాల సంసిద్ధత, పారిశుధ్యం, త్రాగునీరు, ఓటరు జాబితాపై అవగాహన**

**ఏడు కీలక అంశాలపై అవగాహన**

**పరిశుభ్ర గ్రామం సురక్షిత జీవనం**





**కల్లూరు, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు, మండల స్థాయి వివిధ శాఖల అధికారుల సమన్వయంతో కొర్లగూడెం గ్రామంలో గురువారం ఉదయం గ్రామ సర్పంచ్ మోదుగు నాగజ్యోతి అధ్యక్షతన కన్వర్జెన్స్ గ్రామ సభ నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం, వర్షాకాల సంసిద్ధత, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఏడు కీలక అంశాలపై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించారు. సభలో ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2026పై అధికారులు వివరించారు. ఇంటి వద్దనే పొడి, తడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేరు చేసి గ్రామ పంచాయతీ ద్వారా సక్రమంగా సేకరించి నిర్వహించాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం, వ్యర్థాల రీసైక్లింగ్, కంపోస్టింగ్ ద్వారా ఆదాయ వనరులు పెంపొందించుకోవాలని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువల పూడిక తొలగింపు, లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వ నివారణ, రహదారుల మరమ్మతులు, వర్షపు నీటి పారుదల చర్యలను ముందస్తుగా చేపట్టాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. ప్రతి వర్షం అనంతరం గ్రామంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. సురక్షితమైన త్రాగునీటి సరఫరా కోసం నీటి ట్యాంకుల శుభ్రత, అవశేష క్లోరిన్ పరీక్షలు, పైప్‌లైన్ లీకేజీల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ నీటి నిల్వ పాత్రలను శుభ్రపరచాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలోని బహిరంగ ప్రదేశాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రజా కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. విపత్తు నిర్వహణలో భాగంగా గ్రామ స్థాయి అత్యవసర ప్రణాళికలు సిద్ధంగా ఉంచాలని, భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రజలకు అవసరమైన సహాయ చర్యలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే రాబోయే హరితహారం కార్యక్రమం కోసం మొక్కల పెంపకానికి అనువైన ప్రదేశాలను గుర్తించి ముందస్తు ఏర్పాట్లు చేయాలని వివరించారు. అదేవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితాపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామ సభలు, టామ్‌టామ్ ప్రచారం ద్వారా ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సరిచూసుకుని నమోదు చేసుకోవాలని కోరారు.గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ కన్వర్జెన్స్ గ్రామ సభ నిర్వహించబడినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాంప్రసాద్, రెవెన్యూ, విద్యా, ఆరోగ్య, ఇరిగేషన్, వ్యవసాయ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వర్గీయ గాజుల లీలాకుమారికి ఘన నివాళులు

**- మున్నూరుకాపు సంఘం నాయకుల పరామర్శ**

**కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి**





**కొణిజర్ల, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గాజుల కృష్ణమూర్తి సతీమణి స్వర్గీయ గాజుల లీలాకుమారి (లీలమ్మ) దశదిన కర్మకాండ కార్యక్రమం గురువారం ఆమె స్వగృహంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమానికి మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం ముఖ్యంగా హాజరై, లీలమ్మ సమాజంలో అందరితో సత్సంబంధాలు కలిగి సేవాభావంతో జీవించారని కొనియాడారు. ఆమె మరణం కుటుంబానికే కాకుండా గ్రామానికి, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు.అనంతరం బండి లక్ష్మీనారాయణ, యాసా సత్యనారాయణ, యాసా రోశయ్య, గడల సీతారామయ్య, గాజుల వెంకటేశ్వరరావు, గాజుల ప్రసాద్, గడల శ్రీనివాసరావు, వనం శ్రీనివాసరావు, ఆకుల ప్రశాంత్ కుమార్, ఆకుల సురేష్ తదితరులు లీలమ్మ చిత్రపటానికి పూలు జల్లి నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ సందర్భంగా లీలమ్మ కుమారులు రాజేష్, సురేష్, నరేష్, కుమార్తె నిర్మలతో పాటు కుటుంబ సభ్యులను ఆకుల గాంధీ, శీలంశెట్టి వీరభద్రం తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, మున్నూరుకాపు సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కోకాపేటలోని దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవనం ఎవ్వరికీ లీజ్‌కు ఇవ్వలేదు: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఐలయ్య కురుమ



**హైదరాబాద్, జూన్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** గత కొంత కాలంగా దుష్టశక్తులు, సంఘం వ్యతిరేక శక్తులు, అజ్ఞానులు కొంత మంది తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘంపై బడా నేతలపై సోషల్ మీడియాలో చేస్తున్న ఆరోపణలు, విమర్శలను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ తిప్పికొట్టారు. ఈ సందర్భంగా గురువారం కోకాపేటలోని ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర కురుమ విద్యార్థుల హాస్టల్ ట్రస్ట్ భవన్, దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనం ప్రాంగణంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కొంత మంది చేస్తున్న తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అలాగే కురుమల ఆరాధ దైర్యం శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి సాక్షిగా ఈ భవనం ఎవ్వరికీ ఎలాంటి లీజుకు ఇవ్వలేదని ఆయన వివరణ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు రాష్ట్ర కురుమలు సహకరించారని, కింది స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగానని పలు ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. కాని తనపై సంఘం పెద్దలపై ఆరోపణలు, విమర్శలు చేయడం తగదని, ఇక నుంచి అవి మానుకుని సంఘానికి, కురుమలకు సేవలు అందించాలని ప్రభుత్వ విప్ ఐలయ్య సూచించారు. ఎంతో ఆసక్తికరంగా జలిగిన ఈ ప్రెస్ మీట్ లో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం కురుమ, కురుమ రాష్ట్ర నాయకులు కొలుపుల నరసింహ, జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు కంకాల శ్యామ్ కురుమ, రాష్ట్ర బీసీ సంఘం నేత గొరిగే కృష్ణ కురుమ, షెపర్డ్ ఇంటర్నేషనల్ సంస్థ తెలంగాణా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బూర్గడ్డ నగేష్ కురుమ, కోశికె శ్రీనివాస్ రావు కురుమ, ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల సంఘం నేత డాక్టర్ కె.ఎలెందర్, మణికొండ కార్పొరేటర్ ముత్యాలు, చల్లాపూర్ కార్పొరేటర్ శ్రీశైలం, కార్పొరేటర్ కె పోచన్న, ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బి. భాస్కర్, ఎన్. మల్లేష్, మణికొండ కురుమ సంఘం మండల అధ్యక్షులు డి భాస్కర్, కే. కుమార్, తదితర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరంలో మరొక నిందితుడు అరెస్టు




**సత్తుపల్లి, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన సైబరు నేరములో మరో నిందితుడు నల్లనాగుల శ్వేతన్ అను వ్యక్తిని కల్లూరు ఏసిపి వసుంధరా యాదవ్ పర్యవేక్షణ లో ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం తరలించినారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పోలీసులు తెలిపి వివరాల ప్రకారం శ్వేతన్ 2023 లో కేథలిక్ సిరియన్ బ్యాంక్ చంద్రుగొండ లో శ్వేతన్ ఎంటర్ ప్రైజెస్ అనే కరెంట్ ఎకౌంట్ ఓపెన్ చేసినాడు. ఇట్టి కేసులో 23 ఫిబ్రవరి 2026 న అరెస్ట్ కాబడిన అడపా రామ వెంకట చరణ్ ప్రస్తుతం హైదరాబాదు ఉంటున్నాడు. అతను ఒప్పుకున్న ప్రకారం, అతని స్నేహితులు ఉడతనేని వికాస్ చౌదరి, బొప్పన నాగప్రియ అనువారు హైదరాబాదు లో ఒక కంపెనీ పెట్టి దాని ద్వారా విదేశాలలోని కొద్ది మంది వ్యక్తులతో సంబంధాల ఏర్పాటు చేసుకొని, కాల్ సెంటర్ లను నడుపుతూ, వాటి ద్వారా మన దేశంలోని పౌరులకు ఫోన్లు చేస్తూ, అధిక లాభాలు ఆశ చూపి స్టాక్ మార్కెట్ల యందు ట్రేడింగ్, క్రిప్టో ట్రేడింగ్, గేమింగ్, బెట్టింగ్లు, ఓటీపీ ఫ్రాడులు, రూపే ట్రాన్సాక్షన్స్, మ్యాట్రిమోనీ పేర్లతో ఫోన్లు చేసి, అధిక లాభాల ఆశ చూపి ఎవరైనా వారి మాటలకు, ఆకర్షితుడైతే అతనిని వారు నిర్వహించే టెలిగ్రామ్ గ్రూపులకు యాడ్ చేస్తూ అతనికి వివిధ రకాలైన లింకులు, క్యూఆర్ కోడ్ లు పంపి వారి బ్యాంక్ అకౌంట్ లో నుండి మోసపూరిత మార్గాల ద్వారా వారి డబ్బులను మొత్తం కాజేసేవారు అని తెలిపారు. అందుకుగాను వారికి పలు బ్యాంక్ కరెంట్ అకౌంట్ లు అవసరం వుండి చాలా మందితో మూల్ ఎకౌంట్స్ తీసుకొని వారి ద్వారా లావా దేవీలు నడిపేవారు. ఇట్టి సైబర్ కేసులో మొత్తం 28 మంది ముద్దాయి లలో ఇప్పటి వరకు 27 మందిని అరెస్ట్ చేసి రిమాండు కు పంపటం జరిగినదని అన్నారు. ప్రస్తుతం కేసు పరిశోధనలో వున్నది అని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమం ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిత్నాల పెరుగుతున్న ప్రభావం మధ్య యువతలో ఇమాన్ పరిరక్షణ అత్యవసరం

**- జమీయతుల్ హుఫ్ఫాజ్ కరీంనగర్ నెలవారీ సమావేశంలో పిలుపు**






**కరీంనగర్ టౌన్ జూన్ 4(పీసీడబ్ల్యూ న్యూస్):** సమాజంలో వివిధ రకాల ఫిత్నాలు (ప్రలోభాలు, దుష్ప్రభావాలు) పెరుగుతున్న నేపథ్యంలో యువత తమ ఇమాన్, నైతిక విలువలు మరియు సద్గుణాలను కాపాడుకోవడం కాలానుగుణ అవసరమని జమీయతుల్ హుఫ్ఫాజ్ కరీంనగర్ నాయకులు పేర్కొన్నారు. జమీయతుల్ హుఫ్ఫాజ్ కరీంనగర్ నెలవారీ సమావేశం గురువారం ఉదయం నాకా చౌరస్తా సమీపంలోని సంస్థ కార్యాలయంలో అధ్యక్షుడు హాఫిజ్ అహ్మద్ మన్కబత్ షా ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాఫిజ్ మహమ్మద్ జియాఉల్లా ఖాన్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఫిత్నాల కాలం నడుస్తోందని, ఇలాంటి పరిస్థితుల్లో ధర్మంపై స్థిరంగా నిలిచే వారికి ప్రవక్త మహ్మద్ (స.అ.వ) గొప్ప ప్రతిఫలం ఉంటుందని చెప్పారని తెలిపారు. యువత తమ విశ్వాసం, నైతికత, ప్రవర్తనను కాపాడుకోవాలని సూచించారు. అధ్యక్షుడు హాఫిజ్ అహ్మద్ మన్కబత్ షా ఖాన్ మాట్లాడుతూ, ఫిత్నాల కాలంలో ఇమాన్‌ను కాపాడుకునేందుకు మక్తబ్‌ల స్థాపన అత్యంత ముఖ్యమని అన్నారు. మక్తబ్‌ల ద్వారా పిల్లలకు ఇస్లాం ప్రాథమిక బోధనలు అందించి, వారిని ధర్మానికి దగ్గర చేయవచ్చని పేర్కొన్నారు. జమీయతుల్ హుఫ్ఫాజ్ కార్యదర్శి హాఫిజ్ సయ్యద్ రిజ్వాన్ ఫలాహీ మాట్లాడుతూ, రాష్ట్రంలో త్వరలో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొని తమ పేర్లు సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు. ముఫ్తీ మహమ్మద్ షాదాబ్ తఖీ ఖాసిమీ మాట్లాడుతూ, ఫిత్నాలను ఎదుర్కోవాలంటే వాటి గురించి పూర్తి అవగాహన అవసరమని అన్నారు. ముఖ్యంగా ఖియామత్ సూచనలు, హజ్రత్ ఈసా (అలైహిస్సలాం), హజ్రత్ మహ్దీ (అలైహిస్సలాం) అంశాలపై సరైన జ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. సంస్థ ఖజాంచి హాఫిజ్ మహమ్మద్ ముఅజ్జమ్ హుస్సేన్ ఫైజీ గ్రామీణ ప్రాంతాల ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, తజ్వీద్ నియమాలకు అనుగుణంగా ఖురాన్ బోధన అందించాలని కోరారు. ముతమిద్ హాఫిజ్ మహమ్మద్ వసీంద్దీన్ మాట్లాడుతూ, మసీదుల ఇమాములు, ఉలమా యువతతో సత్సంబంధాలు కొనసాగించి, వారిలో ఇస్లాం మరియు ఇమాన్ పట్ల గౌరవం పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశానికి మహమ్మద్ మాజిద్ అలీ, షహాబుద్దీన్, ఉమర్ బిన్ సయీద్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న ముఅల్లిమ్‌లకు వేతనాలు పంపిణీ చేశారు. హాఫిజ్ ఫరీదుద్దీన్ అంజద్ ప్రార్థనతో సమావేశం ముగిసింది.

# ఆధార్ కార్డు లేక బడికి దూరమైన నిరుపేద పిల్లలు వివరాలు సేకరించిన యువచైతన్య దీపం ఫౌండేషన్



**వేములవాడ, జూన్ 4(పిసిడబ్ల్యూ న్యూస్):** వేములవాడ పట్టణంలోని గుడి చెరువు కట్ట వెనుక భాగంలోని మహారాజా ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న పలువురు నిరుపేద పిల్లలు ఆధార్ కార్డు లేకపోవడంతో ఇప్పటివరకు పాఠశాలల్లో చేరలేని పరిస్థితి నెలకొన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతి గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించి, బడికి వెళ్లని పిల్లల వివరాలను సేకరించారు. పిల్లలకు విద్య హక్కు రాజ్యాంగ బద్ధమైనదని, ఆధార్ కార్డు వంటి పత్రాల లేమి కారణంగా ఏ చిన్నారి కూడా విద్యకు దూరం కాకూడదని ఆయన పేర్కొన్నారు. భారత చట్టాల ప్రకారం చిన్నారులతో బాల కార్మిక పనులు చేయించడం నేరమని, ప్రతి చిన్నారి విద్యను అభ్యసించి ఉన్నత భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని అన్నారు. ప్రభుత్వం బాలల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, అట్టడుగు వర్గాలకు చెందిన కొంతమంది పిల్లలు ఇంకా విద్యకు దూరంగా ఉండటం ఆందోళనకరమని తెలిపారు. ఈ సమస్యపై ప్రభుత్వం, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ స్పందించి, ఆధార్ కార్డులు లేని పిల్లలకు అవసరమైన పత్రాలు అందించి, వెంటనే పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని శేఖర్ సేనాపతి కోరారు. విద్యకు దూరంగా ఉన్న ప్రతి చిన్నారిని గుర్తించి ప్రధాన విద్యా ప్రవాహంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ప్రతి దరఖాస్తు జవాబుదారీతనంతో పరిష్కారానికి చర్యలు**

**అటవీ - రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు**

**సత్తుపల్లి రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తు అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**









**సత్తుపల్లి, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్వహించిన రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించిన సమస్యలపై గురువారం సత్తుపల్లి తహసీల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును అర్హత ఆధారంగా సూక్ష్మంగా పరిశీలించి, నిబంధనల పరంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి జాప్యం లేకుండా జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలు రీ సర్వే ప్రక్రియ ద్వారా శాశ్వత పరిష్కారం పొందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అటవీ రెవెన్యూ భూ సరిహద్దు వివాదాలను జాయింట్ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పరిష్కారానికి అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును తక్షణమే క్లియర్ చేయాలని, పరిష్కారం సాధ్యం కాని ప్రతి దరఖాస్తుకు స్పష్టమైన కారణాన్ని అర్జీదారునికి తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. సాదా బైనామా, భూభారతి తదితర భూ సంబంధిత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, కేసు ఆధారిత పరిష్కార విధానాన్ని అమలు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. అంతేకాకుండా, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వయంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించి, శాఖల వారీగా సమన్వయంతో యుద్ధప్రాతిపదికన వారిస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలనలు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అంతకుముందు వేంసూరు మండలంలోని అమ్మపాలెం గ్రామంలో జరుగుతున్న భూ సర్వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పంట పొలాల్లో క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ సర్వే ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే, ల్యాండ్ రికార్డ్స్ అధికారి రాజేందర్, సత్తుపల్లి తహసీల్దారు లక్ష్మీ, వేంసూరు తహసీల్దారు మాణిక్యరావు, సర్వేయర్లు నాగరాజు, మురళీ, నాగు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్‌ను ప్రతి ఒక్కరూ చేయించుకోవాలి

**కరీంనగర్ దారుస్సలాంలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పై హెల్ప్ డెస్క్ ఏర్పాటు**

**ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**

**31వ డివిజన్ ఖాన్ పురలో ఎస్ఐఆర్ పై ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ**







**కరీంనగర్ టౌన్ జూన్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను ప్రతి ఒక్క పౌరుడు విధిగా చేయించుకోవాలని, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని 31వ డివిజన్ పరిధిలో ఖాన్ పురలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాల్సిన ఆవశ్యకతపై, ర్యాలీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. వర్షం పడుతున్న ప్పటికీ కూడా లెక్కచేయకుండా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్ మ్యాపింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించ డమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నేటి నుండి రాబోయే జూన్ 24వరకు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎస్ఐఆర్ ఆవశ్యకతపై నగరంలోని దాదాపు అన్ని డివిజన్లలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలను, ర్యాలీ ద్వారా, పాదయాత్రల ద్వారా నిర్వహిస్తామని వెల్లడించారు. దీంతోపాటు కరీంనగర్ దారుస్సలామ్ లో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కుల, మతాలకతీతంగా ప్రజలందరూ ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ ను చేయిం చుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కరీంనగర్ ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించడానికి ఎంఐఎం పార్టీ వాలంటీర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పాటు భూపాలపల్లి జిల్లాకు ఎస్ఐఆర్ కార్యక్రమ ఎంఐఎం పార్టీ ప్రతినిధిగా పెద్ద గురుతరమైనటువంటి బాధ్యతతో తనను నియమించిన ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క పౌరుడిని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా విస్తృతంగా ఎంఐఎం పార్టీ ద్వారా తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి తీరుతామన్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు మ్యాపింగ్ చేయించుకోకుంటే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే భారత పౌరసత్వం రద్దుఅవ్వడంతో పాటు, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతాయని, తమ తమ పేర్లపై ఉన్న ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు రద్దు అవుతాయని, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉంద న్నారు. జూన్ 14న ఆదివారం రోజున నగరంలోని గోదాం గడ్డ ప్రాంతంలో గల ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10గంటల వరకు ఎస్ఐఆర్ ఓటర్ మ్యాపింగ్ పై అవగాహన సదస్సు, ట్రైనింగ్ వర్క్ షాప్ ను నిష్ణాతులైన అబ్జర్వర్లతో సుమారు 1000మంది బిఎల్ఎ-2 వాలంటీర్లలకు ట్రైనింగ్ వర్క్ షాప్ ప్రోగ్రాం ఎంఐఎం పార్టీ ద్వారా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంఐఎం కోకార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం బియబాని, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, డివిజన్ కమిటీ అధ్యక్షులు తాజుద్దీన్, సలీం, ప్రధాన కార్యదర్శి యూసుఫ్, నాయకులు అఫ్జల్, వలి, పాషా ఉద్దీన్, డివిజన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నగునూరి రమేష్ చారీకి విశ్వకర్మ లెజెండ్ అవార్డు -2026

**కరీంనగర్ జిల్లా జూన్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ చింతకుంట కి చెందిన నగునూరి రమేష్ చారీ కి విశ్వకర్మ లెజెండ్ అవార్డు -2026 దక్కింది. విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ దశాబ్ది ఉత్సవాలలో భాగంగాహైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రశీ లో నిర్వహించిన ప్రత్యేక ప్రోగ్రాంలో నగునూరి రమేష్ చారీ కి విశ్వకర్మ లెజెండ్ అవార్డు ను ప్రధానం చేశారు. విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాథుల పుష్ప గిరి , కమిటీ సభ్యులు, ముఖ్య అతిథులు గా విచ్చేసిన ఏసీపి, కిరణ్ కుమార్ , అడిషనల్ కలెక్టర్ వెంకటచారీ చేతుల మీదుగా నగునూరి రమేష్ చారి ఈ పురస్కారం అందుకున్నారు. ఈ అవార్డు దక్కిన సందర్భంగా రమేష్ చారి విశ్వకర్మ లెజెండ్ అవార్డు రావడం గర్వంగా, సంతోషం గా ఉందన్నారు. "భారతదేశం లోనే కరీంనగర్ సిల్వర్ పిలిగ్రీ హ్యాండీక్రఫీ కళకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ దిశలోనే ఈ కళ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తించి , ప్రోత్సహించారన్నారు. ఈ అవార్డు తన పట్ల మరింత బాధ్యతను పెంచిందని , విశ్వకర్మల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



# కరీంనగర్ గ్లోబల్ సిటీగా మారే దిశగా అడుగులు వేస్తుంది.. ఇది తెలంగాణకే గర్వకారణం...

**కరీంనగర్ బహుత్ తేజీ సే ఏక్ గ్లోబల్ సిటీ బన్నే కీ ఓర్ బఢ్ రహా హై....! యే తెలంగాణ కా గౌరవ్ హై.... !!**

**స్మార్ట్ సిటీ కా మతలబ్ సిర్ఫ్ టెక్నాలజీ నహీం, బల్కి లోగోం కీ జిందగీ కో ఆసాన్ బనానా హై....**

**ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సమావేశంలో పూర్తి హిందీ ప్రసంగంతో ఆకట్టుకున్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**










**కరీంనగర్ జిల్లా జూన్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బహుత్ తేజీ సే ఏక్ గ్లోబల్ సిటీ బన్నే కీ ఓర్ బఢ్ రహా హై....యే తెలంగాణ కా గౌరవ్ హై.... (కరీంనగర్ చాలా వేగంగా ఒక గ్లోబల్ సిటీగా మారే దిశగా అడుగులు వేస్తోంది. ఇది తెలంగాణ కే గర్వకారణం.) అని నగర మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఋషి కేష్ లో జరిగిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 117 వ సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పై వ్యాఖ్యలు చేశారు. జూన్ 3 , నాలుగు తేదీల్లో ఋషికేష్ జరిగిన ఆల్ ఇండియా మేయర్స్ సమావేశా ల్లో పాల్గొన్న కోలగాని శ్రీనివాస్ ముందుగా సమావేశంలో పాల్గొన్న ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి , రాష్ట్ర మంత్రులు , ఎంపీలు , సహచర మేయర్లు , అధికారులందరికీ నమస్కారాలు తెలియజేసి కరీంనగర్ స్మార్ట్ సిటీ , అర్బన్ డెవలప్మెంట్ గురించి హిందీలో తన ప్రసంగాన్ని కొనసాగించి అందర్నీ ఆకట్టుకున్నారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీ కా మతలబ్ సిర్ఫ్ టెక్నాలజీ నహీం, బల్కి లోగోం కీ జిందగీ కో ఆసాన్ బనానా హై....(స్మార్ట్ సిటీ అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదు, ప్రజల జీవితాలను సులభతరం చేయడం.)అని అన్నారు. కరీంనగర్, తెలంగాణలోని ఒక ముఖ్యమైన ,వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, దీనిని కేంద్ర ప్రభుత్వ 'స్మార్ట్ సిటీ మిషన్' కింద ఎంపిక చేశారన్నారు. కరీంనగర్‌ను ఒక ఆధునిక నగరంగా మార్చడానికి అనేక పెద్ద మార్పులు జరుగుతున్నాయన్నారు, నగరంలో స్మార్ట్ రోడ్లు, మంచి ఫుట్‌పాత్‌లు , డ్రైనేజీలు , నగరం మొత్తంలో సీసీటీవీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రతను పెంచడానికి అనేక కార్యక్రమాలుజరుగుతున్నా యన్నారు. ప్రధానంగా కరీంనగర్‌లో స్వచ్ఛమైన నీరు, మంచి డ్రైనేజీ వ్యవస్థ , మెరుగైన రోడ్లు, అందమైన పార్కులను నిర్మించి ప్రజలకు ఒక మెరుగైన వాతావరణాన్ని అందించే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. అంత్ మే ఓర్ ఏక్ బాత్ గర్వ్ సే కహనా చాహేతూ ఇస్ మొకే పర్... "తెలంగాణ రాజ్య కే గఠన్ కే బాద్ పహలీ బార్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పర్ బిజెపి నే కబ్జా కియా ఔర్ మేయర్ కీ కుర్సీ హాసిల్ కీ. యహ్ తెలంగాణ బిజెపి కే లియే ఏక్ ఐతిహాసిక్ జీత్ జైసీ హై."(చివరగా ఓ విషయాన్ని ఈ సందర్భంగా గర్వముగా చెప్పదలుచుకున్నా.. తెలంగాణ ఆవిర్భావనంతరం ప్రప్రదమంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను బిజెపి కైవసం చేసుకుంది. .ఇది తెలంగాణలో నే బీజేపీకి ఒక చారిత్రక విజయం లాంటిది.) అని ధన్యవాద్!.... జైహింద్.... భారత్ మాతాకీ జై.... అని మేయర్ కోలగని శ్రీనివాస్ తన ప్రసంగాన్ని ఈ సందర్భంగా ముగించారు.

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..


VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.7010/CMRF-LOC/2026, Dated:03-06-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:02-06-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Rapelli Devadas, S/O Parusharamulu, H.no 12-5-138 , Gopal Nagar, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,15,000/- (Rupees Two Lakh Fifteen Thousand Only) to undergo DCLD WITH PHTN WITH AKI ON HEMODIALYSIS WITH PULMONARY EDEMA ON HFNC ADVISED TO UNDERGO MEDICAL MANAGEMENT .

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Rapelli Devadas,
S/O Parusharamulu,
H.no 12-5-138 , Gopal Nagar, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

**సిరిసిల్ల జూన్ 04(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా గోపాల్ నగర్ కు చెందిన రాపల్లి దేవదాస్ అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు.నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2,15,000 రూపాయల విలువ గల ౹ూజ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వక్ఫ్ భూమిపై నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలి

**● రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్‌పీవీ) వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ**



**ఖమ్మం ప్రతినిధి, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వక్ఫ్ భూమిపై నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్‌పీవీ) వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలీ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గాంధీచౌక్‌లోని పాత ఈద్గాహ్ సమీపంలో ఉన్న వక్ఫ్ ఖబరస్తాన్ (గుసుల్ ఖానా) భూమిలో కమ్యూనిటీ భవన నిర్మాణం కొనసాగుతున్న నేపథ్యంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్‌పీవీ) వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వక్ఫ్ ఆస్తిగా నమోదైన స్థలంలో జరుగుతున్న నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి భూమిని పరిరక్షించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరింది.ఈ భూమికి సంబంధించి గతంలోనే వక్ఫ్ బోర్డు, ఆర్.డి.ఓ ఆక్రమణలను తొలగించి భూమిని వక్ఫ్ అధికారులకు అప్పగించాలని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, అవి అమలుకు నోచుకోలేదని రాజ్యాంగ పరిరక్షణ వేదిక పేర్కొంది. ప్రస్తుతం అదే భూమిలో మున్సిపల్ నిధులతో కమ్యూనిటీ భవనం నిర్మాణం జరగడం ఆందోళనకరమని అభిప్రాయపడింది.వివాదాస్పద స్థలంలో ఇప్పటికే పునాది, స్తంభాలు, గోడలు, స్లాబ్ పనులు పూర్తయ్యాయని, ఇది వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు విరుద్ధమని ఆర్‌పీవీ ఆరోపించింది. ఈ అంశంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు మరోసారి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపింది.వక్ఫ్ భూమిపై జరుగుతున్న నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి, ప్రజాధన దుర్వినియోగాన్ని అరికట్టి, చట్టబద్ధంగా నమోదైన ఖబరస్తాన్ ఆస్తిని రక్షించాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక డిమాండ్ చేసింది. కలెక్టరుకు మెమొరాండం సమర్పించిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక లీగల్ సెల్, న్యాయవాది ఎం.డి. తౌసీఫ్ అహ్మద్, షేక్. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# నోటి దురుసే మీ పరాభవానికి కారణం









**- కవిత నీ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

**- ఎన్టీఆర్ విగ్రహాన్ని టచ్ చేస్తే తెలంగాణలో తిరగవులేవు**

**- తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు చుండూరు రాజరాజేశ్వరి**

**- కవిత వ్యాఖ్యలపై రాస్తారోకో, ఖమ్మంలో గర్జించిన తెలుగు మహిళలు**

**ఖమ్మం ప్రతినిధి, జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మీ అన్నా, మీ నాన్నల నోటి దురుసే ఇంట్లో కూర్చోబెట్టిందని, ఎన్టీఆర్ విగ్రహాన్ని టచ్ చేస్తే కల్వకుంట్ల కవిత నీవు తెలంగాణలో తిరగవులేవని, తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ పై చేసిన దుర్మార్గపు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు చుండూరు రాజరాజేశ్వరి అన్నారు.ఇటీవల హైదరాబాద్ రౌండ్ టేబుల్ సమావేశంలో కల్వకుంట్ల కవిత ఎన్టీఆర్ విగ్రహంపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ.. ఖమ్మం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ముందుగా మహిళా నాయకురాళ్ళు పాదయాత్రగా బయలుదేరి డౌన్ డౌన్ కవిత అంటూ నినాదాలతో ఎన్టీఆర్ సర్కిల్ లో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి అన్నగారి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు చుండూరు రాజరాజేశ్వరి మీడియాతో మాట్లాడుతూ..కవిత తాము అధికారంలోకి వస్తే ఎన్టీఆర్ విగ్రహం కూల్చి ఆంధ్రకు పంపిస్తామని చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని వెంటనే వెనక్కు తీసుకోవాలని హెచ్చరించారు. నీ తండ్రి కెసిఆర్ కు రాజకీయ బిక్ష పెట్టింది ఎవరో తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. బతుకునిచ్చిన బాంధవుడు పేరు నీ అన్నకు ఎందుకు పెట్టారో మీ తండ్రిని అడుగు అని అన్నారు. మీ అన్న కేటీఆర్ మీ తండ్రి కెసిఆర్ నోటి దూల మాటలకే పరాభవానికి గురై ఇంట్లో కూర్చున్నారన్నారు. టిడిపి జోలికి వస్తే బిఆర్ఎస్ పార్టీకి ఏం జరిగిందో తెలుగు ప్రజలకు తెలుసన్నారు. మా కార్యకర్తల దెబ్బకు బిఆర్ఎస్ నే పాతాళనికి తొక్కాం నువ్వెంత అని మండి పడ్డారు. ఎక్కడో బ్యూటీ పార్లర్ నడుపుకొనే నీకు అయ్యా చాటున అవినీతి చేసి ఎదిగిన నువ్వు.. మహానుభావుడు ఎన్టీఆర్ విగ్రహం టచ్ చేసే స్థాయి నీకుందా ఖబడ్దార్ అని హెచ్చరిక చేశారు.

నీ సంగతేందో తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలియదా అన్నారు. బతుకమ్మ ఆడుతూ అందరి దృష్టి మరల్చి తెలంగాణ రాష్ట్రా ప్రజల సంపదను దోచి వాటి పంపకాల్లో కుటుంబ విభేదాలతో వేరే పార్టీ పెట్టిన నీవు వార్డు మెంబర్ గా గెలవలేవు కానీ నీవు సీఎం అయితావా... తిన్నింటి వాసాలు లెక్క పెట్టే మీ కుటుంబ పార్టీలు ఇలాంటి వ్యాఖ్యలతో భూస్థాపితం అవడం ఖాయం అని హెచ్చరించారు. ఇకనైనా నీవు మీ కుటుంబం.. టిడిపి నేతలపై నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి లేకుంటే తెలంగాణలో తిరగనివ్వం ఖబడ్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేకల సత్యవతి, మందపల్లి రజిని, కోనేరు రాణి, తాడిశెట్టి స్వాతి, సౌలం లావణ్య, వలగపూడి విజయలక్ష్మి, రంగిశెట్టి మంగమ్మ, మట్టరీ రాణి, మేడిపల్లి రమాదేవి, బేబీ వైదేహి మహిళా అభిమానులు, పాలడుగు కృష్ణ ప్రసాద్, మీగడ రామారావు, వాసిరెడ్డి భాస్కరరావు, కృష్ణమాచారి, ఎల్లంకి నరసింహారావు, బి.రాందాస్ అనంత కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు

**● బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరికలు**



**పాలకుర్తి,జూన్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దవంగర మండలం గంట్లకుంట్ల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో 06వ వార్డు సభ్యురాలు ఈరంటీ ఉప్పమ్మతో పాటు మాజీ వార్డు సభ్యులు ఈరంటీ నరసయ్య, ఈరంటీ సమ్మయ్య, ఈరంటీ యాకయ్య, ఈరంటీ మల్లమ్మ, ఈరంటీ బాబు, ఈరంటీ రాములు, ఈరంటీ సాయమలు, గాడిపెల్లి కొమురుమల్లు, ఏరకలి శ్రీను తదితరులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న పార్టీ అని, గ్రామీణ స్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ వైపు వస్తున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు.పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. మహమ్మద్ ముక్తార్ పాషా. సర్పంచ్ ముత్తినేని యాకాలక్ష్మి సోమన్న. బందు వెంకన్న. చెరుకు సత్యం. బండి లచ్చయ్య. చింతల వెంకటయ్య. ఎరుకలి యాకయ్య. ఎరుకలి సమ్మయ్య. శ్రీనాథ్. చింతల యాకయ్య. జిలుకర ప్రసాద్. బండి బుచ్చిరాములు. కన్నె శతీష్. అశోక్.కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# “ప్రకృతి సవాళ్ళపై సమష్టి సమరం“

“ప్రకృతి మనిషి అవసరాలను తీర్చగలదు... కానీ మనిషి అత్యాశను కాదు“ అని జాతిపిత మహాత్మా గాంధీ పలికిన మాటలు నేటి ఆధునిక యుగానికి అక్షరసత్యాలు. మానవ పరిణామ క్రమంలో సాంకేతికత ఎంత ముందుకు సాగుతున్నా, విశ్వాంతరాళంలో కొత్త గ్రహాల వైపు అడుగులు వేస్తున్నా, మనం బ్రతుకుతున్నది, శ్వాసిస్తున్నది ఈ ప్రకృతి ఒడిలోనే అనే పరమ సత్యాన్ని ఏ ఒక్కరూ విస్మరించలేరు. నేడు భూమిపై మానవ మనుగడ సాగాలన్నా, జీవకోటి నిలబడాలన్నా 'ప్రకృతి సవాళ్ళు – ప్రజల పాత్ర – ప్రభుత్వాల బాధ్యత' అనే త్రికోణ బంధం అత్యంత కీలకంగా మారింది. ప్రకృతి విసిరే సవాళ్లను శాస్త్రీయంగా అర్థం చేసుకుంటూ, ప్రజలు తమ జీవనశైలిని మార్చుకుంటూ, ప్రభుత్వాలు బాధ్యతాయుతమైన రక్షణ కవచాన్ని నిర్మించినప్పుడే సమతుల్యమైన సమాజం సాధ్యమవుతుంది. కానీ, దురదృష్టవశాత్తూ నేడు ఆ సమతుల్యత లోపించింది. ప్రకృతి ఎప్పుడూ తన నియమాలకు కట్టుబడి స్థిరంగానే ఉంటుంది, కానీ మానవుడు తన స్వార్థం కోసం, విలాసాల కోసం దాని సహజ సిద్ధమైన పదార్థ నిర్మాణాన్ని మార్చడానికి ప్రయత్నించినప్పుడే ప్రకృతి వినాశకరమైన సవాళ్లుగా రూపాంతరం చెందుతుంది. ప్రస్తుత ఆధునిక సమాజం ఎదుర్కొంటున్న అతి పెద్ద పర్యావరణ సంక్షోభం వాతావరణ మార్పులే. మితిమీరిన పారిశ్రామికీకరణ, ఇంధనాల విచ్చలవిడి వాడకం వల్ల భూగోళం వేడెక్కిపోతోంది. గ్లోబల్ వార్మింగ్ ఫలితంగా కాలానుగుణంగా రావలసిన వర్షాలు రాకుండా ముఖం చాటేస్తుంటే, మరోవైపు ఊహించని రీతిలో అకాల వరదలు, ముంచెత్తే తుఫానులు లేదా దారుణమైన కరువులు సంభవిస్తున్నాయి. దీనికి తోడు మన జీవనాడులైన నదులు, జల వనరులు క్రమంగా క్షీణించిపోతున్నాయి. నదుల సహజ ప్రవాహాన్ని అడ్డుకోవడం, శాస్త్రీయమైన రక్షణ లేకపోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి తాగునీరు, సాగునీటి కొరత ఒక మహమ్మారిలా మారుతోంది. మరోవైపు, మట్టిలో కలవని ప్లాస్టిక్ పదార్థాలు భూమిని నిర్జీవం చేస్తుంటే... గాలి, నీరు, నేల అనే మూడు ప్రాణాధారాలు కలుషితమై మానవాళిని వింత రోగాల బారిన పడేస్తున్నాయి. ఈ మానవ తప్పిదాల వల్ల అడవులు అంతరించి, జీవవైవిధ్యం దెబ్బతిని, అడవి జంతువులు జనావాసాల్లోకి వస్తున్నాయి. ప్రకృతిలోని ఆహార గొలుసు తెగిపోయి మొత్తం పర్యావరణ సమతుల్యత తలకిందులవుతున్న తరుణంలో, “మనం ప్రకృతిని జయించాలనుకోవడం మూర్ఖత్వం... ప్రకృతితో కలిసి జీవించడమే నిజమైన విజ్ఞానం“ అనే విషయాన్ని మనిషి ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఇలాంటి భయానక పరిస్థితుల్లో కేవలం ప్రభుత్వాలపైనే భారం వేయకుండా, క్షేత్రస్థాయిలో మార్పు తేవడానికి ప్రజలు తమ పాత్రను సమర్థవంతంగా పోషించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు చట్టాలు చేయవచ్చు కానీ, పౌరులలో సామాజిక స్పృహ లేనప్పుడు అవి కాగితాలకే పరిమితమవుతాయి. ఇక్కడే సమష్టి కృషి, వ్యక్తిగత బాధ్యత అనే సూత్రాలు పని చేయాలి. ప్రతి ఇల్లూ ఒక పర్యావరణ కేంద్రంగా మారినప్పుడే మార్పు మొదలవుతుంది. నీటిని, విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవడం, ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని భూమిలోకి పంపి భూగర్భ జలాలను పెంచడం ప్రతి పౌరుని ప్రాథమిక కర్తవ్యం కావాలి. రసాయన రహిత, ప్రకృతిసిద్ధమైన జీవనశైలి వైపు మన అడుగులు పడాలి. ప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో బట్ట సంచులను వాడటం, పర్యావరణ అనుకూల వస్తువులను ప్రోత్సహించడం మన దైనందిన జీవితంలో భాగం కావాలి. సామాజిక చైతన్యంతో పర్యావరణాన్ని, స్థానిక జల వనరులను కాపాడే ప్రజా ఉద్యమాల్లో పౌరులు భాగస్వాములు కావాలి. కేవలం సామాజిక మాధ్యమాల్లో ఫోటోల కోసం కాకుండా, నాటిన ప్రతి మొక్కను ఒక బిడ్డలా సంరక్షించే బాధ్యతను సమాజం స్వీకరించినప్పుడే హరిత వనాలు సాధ్యమవుతాయి. ఎందుకంటే, “భూమి మనకు తాతముత్తాతల నుండి వచ్చిన ఆస్తి కాదు... మన పిల్లల నుండి మనం తీసుకున్న అప్పు!“ అనే సత్యాన్ని మనం మరువకూడదు. ఈ ప్రజా భాగస్వామ్యానికి చట్టబద్ధతను, సరైన దిశానిర్దేశాన్ని అందించాల్సిన గురుతర బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఒక దేశ సంపద కేవలం ఆర్థిక వృద్ధి రేటు లేదా జీడీపీలో లేదు, ఆ దేశ పర్యావరణ సమతుల్యతలో ఉందనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. అభివృద్ధి పేరిట పకృతిని, అడవులను, స్థానిక రైతాంగ ప్రయోజనాలను ధ్వంసం చేసే ప్రాజెక్టులకు స్వస్తి పలికి, సుస్థిరమైన మరియు శాస్త్రీయమైన నీటిపారుదల విధానాలను అమలు చేయాలి. పర్యావరణ చట్టాలను కఠినంగా అమలు చేస్తూ, గిరిజన లేదా స్థానిక గ్రామసభల నిర్ణయాలను గౌరవించాలి. కాలుష్య కారక పరిశ్రమలపై ఉక్కుపాదం మోపుతూనే, మరోవైపు సౌరశక్తి, పవనశక్తి వంటి హరిత ఇంధన వనరుల వాడకాన్ని పెంచడానికి పెద్దపీట వేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ప్రకృతి పాఠాలను, పర్యావరణ పరిరక్షణ పద్ధతులను ప్రాక్టికల్ విద్యా విధానంగా మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. “పరిశ్రమల పొగచూరిన ప్రగతి కంటే... పచ్చని వనాలతో కూడిన శాంతి సమాజానికి మిన్న“ అని భావించినప్పుడే పరిపాలనకు ఒక సార్థకత లభిస్తుంది. ప్రకృతిని కేవలం పూజించే ఒక వస్తువుగా కాకుండా, అదొక అద్భుతమైన విజ్ఞాన వ్యవస్థగా, శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకోవాలి. భూమిపై ఉన్న ఐదు మూలకాలైన పంచభూతాలు సమతుల్యంగా ఉన్నప్పుడే మనిషి మనుగడ సాధ్యమవుతుంది. మన చుట్టూ ఉన్న ప్రతి పదార్థం రూపాంతరం చెందుతూ మనకు మేలు చేస్తోంది. ఈ సత్యాన్ని గ్రహించి, మూఢనమ్మకాలకు తావులేకుండా ప్రకృతిని రక్షించడం నేటి తరం నేర్చుకోవాలి. ప్రజలు – ప్రభుత్వాలు అనేవి ఒకే నాణేనికి ఉన్న రెండు ముఖాల లాంటివి. ప్రజల్లో సామాజిక బాధ్యత, ప్రభుత్వాల్లో రాజకీయ సంకల్పం తోడైనప్పుడు ఎలాంటి ప్రకృతి సవాళ్లనైనా అధిగమించవచ్చు. నేటి యువతరం ఈ బాధ్యతను మరింత శక్తివంతంగా భుజానెత్తుకోవాలి. అప్పుడే రాబోయే తరాలకు మనం స్వచ్ఛమైన గాలిని, తీపి నీటిని, పచ్చని భూమిని కానుకగా ఇవ్వగలం. కాబట్టి, “వృక్షో రక్షతి రక్షితః ధర్మో రక్షతి రక్షితః“ అనే సూక్తి ప్రకారం... మనం ప్రకృతిని, ధర్మాన్ని కాపాడితే, అవి మనల్ని సదా కాపాడుతూనే ఉంటాయని నమ్ముతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకై దీక్ష పూనాలి.

- విశ్వ జంపాల, న్యాయవాది
విశ్వ సమాజం వ్యవస్థాపకులు
మొబైల్ నెంబర్.7793968907

# పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారా

**మీటింగ్‌కు అనుమతి ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి**

**ఇంకా సెంటిమెంట్ రాజకీయాలతో మోసం చేస్తే ఊరుకోరు**

**బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు**

**హైదరాబాద్,జూన్4:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా ఎప్పుడు మాట్లాడలేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఆయన మీటింగ్‌కి అనుమతి ఇస్తే ఏమవుతుందని రాంచందర్ రావు ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లో రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సెంటిమెంట్‌ని మరోసారి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎంని ఎందుకు దగ్గరకు తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్ పేరుతో మళ్లీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాంచందర్ రావు ఆగ్రహించారు. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన వారితో చేతులు కలిపింది ఎవరో.. బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని శక్తులతో అధికార రాజకీయాలు చేసింది ఎవరు.. అని నిలదీశారు. తెలంగాణను తిట్టిన వారిని, ఉద్యమకారులను అవమానించిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చి పదవులు ఇచ్చింది ఎవరు.. అని ప్రశ్నించారు. తెలంగాణ పేరుతో రాజకీయాలు చేసే ముందు మీ రాజకీయ చరిత్రను ఒకసారి ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం మీద ప్రేమ ఉంటే డ్రామాలు కాదని... నిజాలు మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజలు ఇప్పుడు భావోద్వేగాలకు కాదని, మీ గతానికి కూడా లెక్క అడిగే స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్.. జనసేన సభ కోసం అనుమతి అడిగారని... ఇచ్చి ఉంటే కథ అక్కడే ముగిసేదని.. సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో కాంగ్రెస్ సర్కార్ చెప్పాలని రాంచందర్ రావు ప్రశ్నించారు. ఈ సమావేశం పెట్టుకోవడం ప్రతి ఒక్కరి ప్రజాస్వామ్య హక్కు అని చెప్పారు. దాన్ని అడ్డుకోవడమే ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. పవన్ కల్యాణ్ అంశాన్ని బీజేపీ మీద రుద్దే ప్రయత్నం చేయడం రాజకీయ దివాళాకోరుతనమని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలిస్తేనే కొందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. తెలంగాణను వ్యతిరేకించిన వారికి కేసీఆర్ హయాంలో మంత్రి పదవులు ఇచ్చారని రాంచందర్ రావు ఆగ్రహించారు. ఏపీలో బీఆర్ఎస్ ఆఫీస్ పెట్టలేదా.. అని ప్రశ్నించారు. తెలంగాణ నిధులను పంజాబ్‌లో కేసీఆర్ పంచలేదా.. అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేని పరిస్థితిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. బీజేపీ సపోర్ట్ చేయడంతోనే తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు. ఆనాడు పార్లమెంటులో తమ పార్టీ మద్దతు ప్రకటించిందని అన్నారు. సుష్మా స్వరాజ్ బేషరతుగా మద్దతు ఇస్తేనే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇస్తానని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైంది.. అని రాంచందర్ రావు ప్రశ్నించారు. 12 ఏళ్ల నుంచి నీళ్ల మీద ఒక పాలసీ కూడా ఎందుకు తేలేదని నిలదీశారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా కంటే తక్కువ వాటాను కేసీఆర్ ఒప్పుకున్నారని ప్రస్తావించారు. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాలను డీకే శివకుమార్‌కి.. రేవంత్‌రెడ్డి బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల్లోకి నెట్టారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ సూపర్ హీరో అని రాంచందర్ రావు అభివర్ణించారు. ముమ్ముందు బిజెపి తెలంగాణలో కీలకంగా మారుతుందన్నారు.



# రెండోరోజూ అమరావతిలో నారాయణ పర్యటన

**వాగుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**వర్షాకాలం నీటి జాగ్రత్తలపై మంత్రి సూచనలు**



**అమరావతి,జూన్4:** వర్షాకాలం దృష్ట్యా రాజధాని అమరావతిలో వాగుల అభివృద్ధి పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. వాగుల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. పురపాలక శాఖ మంత్రి పి నారాయణ రెండోరోజు గురువారం రాజధాని అమరావతిలో పర్యటించారు. కొండవీటి వాగు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎన్-9,8,7రోడ్లలో కొండవీటి వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జిల పనుల పురోగతిపై ఆరా తీశారు. బ్రిడ్జిల కింద కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం లేకుండా మట్టి తొలగించాలని అధికారులను ఆదేశించారు. కొండవీటి వాగు వెడల్పు తక్కువగా ఉన్నచోట మరింత వెడల్పు చేయాలని సూచించారు. నీరుకొండలో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులను కూడా మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాజధానిలో ట్రంక్ రోడ్లు, బ్రిడ్జిలు, వాగుల అభివృద్ధి పనులు వేగంగా జరుగు తున్నాయని మంత్రి చెప్పారు. ట్రంక్ రోడ్లపై 43,ఎల్ పి ఎస్ (ల్యాండ్ పూలింగ్)జోన్లలో 32 బ్రిడ్జిలను నిర్మిస్తున్నామని మంత్రి చెప్పారు. వర్షాకాలంలో కొండవీటివాగు ప్రవాహానికి ఇబ్బంది లేకుండా మట్టి తొలగింపు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. శాఖమూరు, పెనుమాక, నీరుకొండ రిజర్వాయర్లలో సగం పని పూర్తయిందని చెప్పారు. కొండవీటివాగు 23.7 కిలోమీటర్లు, పాలవాగు 16.7 కిలోమీటర్లు, గ్రవిటీ కాలువ 7.84 కిలోమీటర్లు అభివృద్ధి చేస్తున్నామని మంత్రి చెప్పారు. నీరుకొండ రిజర్వాయర్ 440 ఎకరాలలో నిర్మాణం జరుగుతోందని అన్నారు. వైసిపి నాయకులు రైతుల ను రెచ్చగొడుతున్నారని, విభేదాలు సృష్టించి రాజధానిని విధ్వంసం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. అమరావతిపై వైసిపి కమిటీలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతుల భూములను వెనక్కి ఇచ్చేస్తామని వైసిపి నాయకులు చెబుతున్నారని, భవనాలు, రోడ్లు, పైపు లైన్లు ల నిర్మాణం పూర్తయ్యాక సిఎంగా పనిచేసిన వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి అన్నారు. రాజధాని పర్యటనలో మంత్రి వెంట అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసి) ఛైర్ పర్సన్ డి లక్ష్మీ పార్థసారధి, సి ఆర్ డి ఎ,ఎడిసి చీఫ్ ఇంజినీర్లు ఇతర అధికారులు ఉన్నారు.

# విశాఖ వేదికగా జూలైలో ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు

**పోస్టర్ ఆవిష్కరించిన విద్యార్థి నాయకులు**




**విశాఖపట్టణం,జూన్4:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జాతీయ సమావేశాలు జూలై 13,14,15 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, అధ్యక్షులు రామ్మోహన్ తెలిపారు. గురువారం జగదాంబ సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ సమావేశాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఎ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్ష నిర్వహణలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంతో, పరీక్షను రద్దు చేశారని, దీంతో ఈ పరీక్షకు హాజరైన 23 లక్షల మంది అభ్యర్థులు తీవ్రమైన ఆత్మ క్షోభకు గురయ్యారని చెప్పారు. అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. కేవలం నీట్ పరీక్షలు మాత్రమే కాకుండా యుజిసి పరీక్షలు, ఆఖరికి సిబిఎస్ఎస్సి పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి ఉందన్నారు. సిబిఎస్సి పరీక్ష నిర్వహణలో విఫలం చెందిన సి బి ఎస్ సి కార్యదర్శిని తొలగించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని ఎస్ఎఫ్ఐ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు అవసరమైన పాఠ్య పుస్తకాలను కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం రూపొందించి పంపిస్తుందని చెప్పారు. వాటి పుస్తకాలలో మతాన్ని బోధించే విధంగా వీటి రూపకల్పన ఉందన్నారు. విద్యను కేంద్రీకరించడం సరికాదన్నారు. విద్య వికేంద్రీకరణ జరగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం, అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వేసవి రోజులలో కూడా రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాలలను నిర్వహించాయని, వాటిపై ఎటువంటి చర్య లేదన్నారు. ఎస్ ఎస్ సి లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నతంగా రాణించారని గొప్పలు చెప్పిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అడ్డగోలుగా ప్రైవేట్ విద్యా సంస్థలను ప్రోత్సహించడంతో, ఈ ఏడాది లక్ష మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు దూరమైనట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలలో అధ్యాపకుల పోస్టులు 5 వేలు ఖాళీలు ఉన్నాయన్నారు. గీతం వంటి ప్రైవేటు విద్యాసంస్థను అధికార పార్టీ వారే నడుపుతూ, ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావాలని కోరుతూ, విద్యను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు. ఇందుకోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.సాయి తేజ, ప్రధాన కార్యదర్శి జి. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నీల్ కి జూ..ఎన్టీఆర్ గ్రీటింగ్స్



ఇండియన్ సినిమా రేంజ్‌ను మార్చిన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పుట్టినరోజు సందర్భంగా అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ నీల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని, అలాగే వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే 'డ్రాగన్' (ఐత్ఝుస్త్రశీఅ)ను గుర్తుచేస్తూ ఎన్టీఆర్ పెట్టిన ఒక క్రేజీ పోస్ట్ ఇప్పుడు నెట్టింట విపరీతంగా వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌లో ఎన్టీఆర్ స్పందిస్తూ.. "పుట్టినరోజు శుభాకాంక్షలు డైరెక్టర్ గారూ.. మీరు చెప్పే కథలంత గొప్పగా ఈ ఏడాది మీకు సాగాలని కోరుకుంటున్నాను. మన కాంబినేషన్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం, మన భవిష్యత్తు ప్రయాణం కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను ప్రశాంత్" అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ప్రశాంత్ నీల్‌ను ఉద్దేశించి ఎన్టీఆర్ కన్నడ పదం 'అవరే' (అంటే తెలుగులో గారూ అని అర్థం) అని సంబోధించడం ఇటు తెలుగు, అటు కన్నడ భాషల అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ ఇండస్ట్రీ హిట్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన ప్రశాంత్ నీల్, గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రాబోయే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్' పై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రం జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. థియేటర్లలో సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ అప్‌డేట్ ఎన్టీఆర్ అభిమానుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.

# 'పెద్ది' మేనియా

## 'బుక్ మై షో'లో గంటకు 40వేల టికెట్స్ బుక్




ప్రస్తుతం సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా కనిపిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకొని హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన విషయం తెలిసిందే. రిలీజ్‌కు ముందు నుంచే టికెట్ బుకింగ్స్‌లో జోరు చూపిన చిత్రం విడుదల అనంతరం కూడా అదే కొనసాగిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో'లో 'పెద్ది'కు గంటకు 40వేల టికెట్స్ బుక్ అవుతున్నాయి. 2023లో బుక్‌మై షో ప్రవేశపెట్టిన 'అవర్లీ ట్రెండింగ్' ఫీచర్ తర్వాత.. ఈ 40 వేల మార్క్‌ను దాటిన చిత్రాల జాబితాలో ఇప్పటివరకు మూడు సినిమాలు మాత్రమే ఉన్నాయి. కల్కి 2898 ఏడీ, సలార్, పుష్ప తర్వాత స్థానంలో 'పెద్ది' నిలిచింది. మొదటిరోజే ఈ మార్క్‌ను చేరుకొని రికార్డు సృష్టించింది. కర్ణాటకలో జరిగిన ప్రీమియర్ షోల ద్వారా 'పెద్ది' భారీ వసూళ్లను సాధించి, టాలీవుడ్‌లోని పలు అగ్రహీరోల చిత్రాల రికార్డులను తిరగరాసింది. ప్రీమియర్స్‌లో రూ. 3.2 కోట్లు వసూలు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. దీంతో అక్కడ ప్రీమియర్ కలెక్షన్స్ సాధించిన మొదటి తెలుగు సినిమాగా నిలిచింది. గతంలో విడుదలైన 'ఓజీ' (రూ. 2.72 కోట్లు), 'రాజా సాబ్' (రూ. 2.61 కోట్లు), పుష్ప 2 (రూ. 2.55 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్‌గా నిలిచాయి. ముఖ్యంగా 'చికిరి చికిరి' పాట విడుదలైన రెండు వారాలకే 10 కోట్లకు పైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే, ఈ పాట లిరిక్స్‌లో 'సరుకూ సామాన్లు' అనే పదంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో టీమ్ ఈ పదాన్ని మార్చినట్లు తెలుస్తోంది. థియేటర్‌లలో దీనికి బదులుగా 'సొగసు సింగారం' అని చేర్చారని నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ స్పోర్ట్స్ డ్రామాకు ఏఆర్ రెహమాన్ సంగీతం హైలైట్‌గా నిలిచింది

# చరణ్ తప్ప ఎవరు న్యాయం చేయలేరేమో



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పాన్ ఇండియా మూవీ పెద్ది థియేటర్స్ లో సందడి చేస్తోంది. రిలీజ్ కు ముందు వరకు సినిమా కథ, బుచ్చిబాబు సనా దర్శకత్వం, స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ వంటి విషయాలపై చర్చ జరిగినా.. సినిమా చూసిన తర్వాత ఎక్కువ మంది మాట్లాడుకుంటున్న విషయం మాత్రం రామ్ చరణ్ నటన గురించే. పెద్దిలో రామ్ చరణ్ కేవలం హీరోగా కనిపించలేదు.. పాత్రలో జీవించేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సినిమా మొత్తం ఆయన తన పాత్రలో పూర్తిగా ఒదిగిపోయిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా సినిమాలోని పాత్ర కోసం ఆయన మేకోవర్, బాడీ లాంగ్వేజ్ పై పెద్ద ఎత్తున ప్రశంసలు వస్తున్నాయి. చరణ్ మల్టీపుల్ యాంగిల్స్ లో కనిపించారని ప్రేక్షకులు చెబుతున్నారు.

కూలీగా కనిపించే సన్నివేశాల నుంచి స్పోర్ట్స్ ప్లేయర్ రోల్ వరకు ఆయన చూపించిన వేరియేషన్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచిందనే అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా కుస్తీ బ్యాక్ డ్రాప్ లో వచ్చే సీన్స్ కోసం ఆయన హార్డ్ వర్క్ స్క్రీన్ పై క్లియర్ గా కనిపిస్తోందని అంటున్నారు. నిజానికి స్పోర్ట్స్ డ్రామాల్లో బాడీ చేంజ్ కు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆ విషయంలో రామ్ చరణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం లుక్ మార్చుకోవడమే కాకుండా, పాత్రకు అవసరమైన ఎక్స్‌ప్రెషన్స్, వాకింగ్ స్టైల్, మాట్లాడే తీరు వంటి అంశాల్లోనూ భిన్నంగా కనిపించారని ప్రేక్షకులు పేర్కొంటున్నారు. అందుకే ఆ రోల్ నుమరో హీరో చేస్తే ఇదే ఎఫెక్ట్ వచ్చేదా అనే చర్చ సాగుతోంది. ఎమోషనల్ సీన్స్ లో చరణ్ యాక్టింగ్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. యాక్షన్, స్పోర్ట్స్ సీన్స్ లో తన పవర్ ను చూపించిన ఆయన.. ఎమోషనల్ సీన్స్ లోనూ బాధను నేచురల్ గా వ్యక్తపరిచారట.

ముఖ్యంగా క్లైమాక్స్ లో ఆయన యాక్టింగ్ ప్రేక్షకులను ఫిదా చేస్తోంది. కమర్షియల్ హీరోగా ఇప్పటికే మంచి గుర్తింపు ఉన్న రామ్ చరణ్.. ఇలాంటి కథను నమ్మి చేయడం గ్రేట్ అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మాస్ ఎలిమెంట్స్ కు మాత్రమే పరిమితం కాకుండా, రోల్ కు ఇంపార్టెన్స్ ఉన్న కథను ఎంచుకోవడం ఆయన కెరీర్ లో కీలక నిర్ణయంగా మారవచ్చని సినీ ఎక్స్‌పర్ట్స్ భావిస్తున్నారు. అలా పెద్దిని చాలామంది చరణ్ వన్ మ్యాన్ షోగా చెబుతున్నారు. డ్యాన్సులు, యాక్షన్ సీన్స్, స్పోర్ట్స్ ఎపిసోడ్స్, ఎమోషనల్ మూమెంట్స్.. ఇలా ప్రతి విషయంలో కూడా ఆయన తన ముద్ర వేసినట్లు ప్రేక్షకుల రెస్పాన్స్ చెబుతోంది.

# దురంధర్ సరికొత్త రికార్డులు

## మూవీ విజయంపై అంబానీ హర్షం



బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా జియో స్టూడియోస్ నిర్మించిన 'ధురంధర్' ఫ్రాంచైజీ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం సాధించిన అసాధారణ విజయంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ హర్షం వ్యక్తంచేశారు. జియో స్టూడియోస్ సాధించిన విజయాలను అభినందిస్తూ లేఖ రాశారు. 2024లో 'స్త్రీ 2', 2025లో 'ధురంధర్', 2026లో 'ధురంధర్: ది రివెంజ్' చిత్రాలతో జియో స్టూడియోస్ వరుసగా మూడేళ్లపాటు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలను అందించి ఒక అరుదైన మైలురాయిని అందుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జియో స్టూడియోస్ విడుదల చేసిన స్పై యాక్షన్ థ్రిల్లర్స్ 'ధురంధర్', 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ కలెక్షన్లలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణలో సరికొత్త బెంచ్‌మార్క్‌లను క్రియేట్ చేశాయి' అని లేఖలో పేర్కొన్నారు. ఈ సిరీస్‌లో వచ్చిన మొదటి భాగం, భారతీయ సినిమా చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచి సరికొత్త రికార్డు సృష్టించిందని ముకేశ్ అంబానీ తెలిపారు. థియేటర్లలో 15 వారాల పాటు హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించాయన్నారు. ఆ తర్వాత భారీ అంచనాల మధ్య విడుదలైన రెండో భాగం.. మొదటి సినిమా నెలకొల్పిన రికార్డులన్నింటినీ బద్దలు కొట్టిందని తెలిపారు. ఇది తిరుగులేని విజయమని వ్యాఖ్యానించారు. ఈ సినిమాలు రూ. 3000 కోట్లకు పైగా వసూళ్లు సాధించి.. మొత్తం దేశ థియేట్రికల్ ఆదాయంలో 40శాతం వాటాను దక్కించుకున్నాయని ప్రశంసించారు.

----



# 10 రోజుల్లో 4 షూట్స్..

## కాజల్ అగర్వాల్ గ్లామర్ కు ఫాన్స్ ఫిదా!

చందమామ కాజల్ అగర్వాల్ సోషల్ మీడియాలో ఒక్కసారిగా స్పీడ్ పెంచేసింది. గత వారం పది రోజుల్లోనే బ్యాక్ టు బ్యాక్ నాలుగు గ్లామరస్ ఫోటోషూట్స్ షేర్ చేసి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. తన నడుము వంపులతో, హాట్ లుక్స్‌తో పిచ్చెక్కిస్తూ తనకున్న 26 మిలియన్ల ఫాలోవర్స్‌కు ఫుల్ విజువల్ ట్రీట్ ఇస్తోంది. కాజల్‌లో ఈ రేంజ్ గ్లామర్ డోస్ చూసిన నెటిజన్లు ఒక్కసారిగా ఫిదా అయిపోతున్నారు. జూన్‌లో 41వ వసంతంలోకి అడుగుపెడుతున్నా, ఈమె అందం ఏమాత్రం తగ్గలేదంటూ ఫ్యాన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ ఈ మధ్యకాలంలో వరుసగా ఫోటోషూట్లు వదలడం వెనుక ఒక స్ట్రాటజీ ఉందనే టాక్ ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తోంది. ఇక తాను గ్లామర్ రోల్స్ చేయడానికి ఇప్పటికీ రెడీగానే ఉన్నాననే హింట్ ఆమె మేకర్స్‌కు ఇస్తున్నట్లు అర్థమవుతోంది. ఇక సీనియర్ స్టార్ హీరోల సరసన నటించడానికి తను పర్ఫెక్ట్ ఛాయిస్ అని నిరూపించుకోవడానికే చందమామ ఈ రేంజ్ స్పైసీ లుక్స్‌తో రెచ్చిపోతోందని ఫిలింనగర్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది.నిజానికి 2016లోనే కాజల్ కెరీర్ టాలీవుడ్‌లో కాస్త నెమ్మదించింది. ఆ సమయంలో 'జనతా గ్యారేజ్'లో ఐటమ్ సాంగ్, 'బ్రహ్మోత్సవం'లో చిన్న రోల్స్ చేసింది. కానీ, పవన్ కల్యాణ్ 'సర్దార్ గబ్బర్ సింగ్' ఆమెకు బ్రేక్ ఇవ్వగా.. ఆ తర్వాత చిరంజీవి రీఎంట్రీ మూవీ 'ఖైదీ నెంబర్ 150'లో హీరోయిన్ కొరత వల్ల కాజల్‌కు మంచి ఛాన్స్ దక్కింది. ఇక ఆ తర్వాత కొన్ని సినిమాలు చేసినప్పటికీ, స్టార్ హీరోల ప్రాజెక్టులు మాత్రం ఆమెకు పెద్దగా దక్కలేదు. ప్రస్తుతం షాప్ ఓపెనింగ్స్, బ్రాండ్ ప్రమోషన్స్‌తోనే ఆమె ఎక్కువగా బిజీగా ఉంటోంది.

